GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 234 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 19-02-2025 | పేజీలు : 3

## గురుకుల పాఠశాలలో రాత్రి బస చేసిన కలెక్టర్..




**టీ మీడియా, ఫిబ్రవరి 18,అచ్చంపేట:** అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ నిద్ర చేశారు. అంతకంటే ముందు పదో తరగతి విద్యార్థులకు గణితం బోధించారు. వచ్చే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కామన్ ఫుడ్ మెనూ వచ్చిన తర్వాత మెస్ ఛార్జీలు 40 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. పిల్లలకు చదువులు ఎలా చెబుతున్నారు?, భోజనం నాణ్యత ఎలా ఉంది?, వసతులను పర్యవేక్షించడానికే అధికారులు రాత్రి పాఠశాలలోనే నిద్ర చేశారు. జిల్లాలో విరివిగా తనిఖీలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే అడిగి తెలుసుకుంటామన్నారు. విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపి, వారి బాగోగులను తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

### సొమ్ము రికవరీల్లో...

# సైబరాబాద్ ముందంజ

- **రోల్ మోడల్‌గా తెలంగాణ**
- **సీఎం రేవంత్ రెడ్డి**



**టీ మీడియా, ఫిబ్రవరి 18,హైదరాబాద్ బ్యూరో:**

సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలకు పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా హెచ్ఐసీసీలో నిర్వహించిన షీల్డ్ 2025 సదస్సులో సీఎం మాట్లాడారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్?గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు ఇవాళ షీల్డ్ 2025ని నిర్వహించుకుంటుమన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్?కు అభినందనలు తెలిపారు.ప్రజలు, ప్రభుత్వం మారాలి : తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు తెలిపారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని, గత సంవత్సరం సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారని, ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి మన సొమ్ము దొంగిలిస్తున్నారని అన్నారు. నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారిందని, నేరాల శైలి మారుతోందని, వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని వివరించారు.సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలుస్తోంది. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. గతేడాది సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేశాం. ప్రపంచం చాలా వేగంగా మారుతోంది, నేరాల శైలి కూడా మారుతోంది. పోలీసు వ్యవస్థ దేశం మొత్తం ఒక యూనిట్‌గా పని చేస్తేనే సైబర్ నేరాలు అరికట్టగలం."- రేవంత్ రెడ్డి, సీఎం

**ఎయిమ్స్‌పై సైబర్ దాడి**

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ,"సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయని, అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అన్నారు. ర్యాన్సమ్‌వేర్, డీప్‌ఫేక్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతికత 2 వైపులా పదును ఉన్న కత్తిలాంటిదని, సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయని వెల్లడించారు. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగిందని, అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయని గుర్తు చేశారు. సైబర్ నేరాల వల్ల ఏటా రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోందని అన్నారు.రూ.350 కోట్లు సీజ్ చేస్తాం 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయని, వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదికని, సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చిందని, 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తామని, రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించామని ఆమె వివరించారు.

# రేవంత్ రెడ్డికి స్టేట్ గురించి తెలియదు

## బీఆర్ఎస్ రైతుదీక్షలో పాల్గొన్న కేటీఆర్



**టి మీడియా, ఫిబ్రవరి 18, రంగారెడ్డి :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరని, ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా ఆమన్?గల్?లో జరిగిన బీఆర్ఎస్ రైతుదీక్షలో కేటీఆర్?తో పాటు మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ వారికి ఏమీ చేయలేదని, సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా అని అడగడానికి ఇక్కడకు వచ్చినట్లు కేటీఆర్ తెలిపారు.రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు : రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సోనియా పుట్టినరోజు రెండు సార్లు వచ్చినప్పటికీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదని కేటీఆర్? ఆరోపించారు. 35 సార్లు ఢిల్లీ విమానం ఎక్కారు తప్ప, 35 పైసలు కూడా తీసుకురాలేదని ఆయన ఆక్షేపించారు. రేవంత్ రెడ్డి హయాంలో అప్పులు కట్టలేదని రైతుల తలుపులు, స్టార్టర్లు ఎత్తుకెళ్లారని అన్నారు. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మోసం అత్తగారి ఊరు వాళ్లకు కూడా అర్థం అయిందని అన్నారు. రేవంత్ రెడ్డిది తప్పు కాదని, ప్రజలు మోసపోవాలని కోరుకుంటున్నారని గతంలో చెప్పిన ఆయన అదే చేస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.కులగణన అని రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, మళ్లీ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని సొంత భూముల విలువ పెంచుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని, రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదని కేటీఆర్ విమర్శించారు. 600 కోట్లు ఇవ్వాల్సిన సర్పంచులకు బిల్లులు ఇవ్వడం లేదని, పాడి రైతులకు కూడా బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు. 35 సార్లు ఢిల్లీకి తిరిగిన రేవంత్‌రెడ్డి 35 పైసలు కూడా తేలేదు. రేవంత్ రెడ్డి హయాంలో అప్పులు కట్టలేదని రైతుల తలుపులు, స్టార్టర్లు ఎత్తుకెళ్లారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. రుణమాఫీ జరగలేదని సీఎం నియోజకవర్గం కొడంగల్‌లో రైతులు చెప్పారు."-కేటీఆర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడుకేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే అందరి జీవితాలు బాగుపడతాయి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలమూరుపై, ప్రజలపై ప్రేమ లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సీఎం ఢిల్లీకి, విదేశాలకు వెళ్లేందుకు సమయం ఉంది కానీ, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై సమీక్షకు మాత్రం సమయం లేదని ఆక్షేపించారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం రేవంత్ రెడ్డి తరం కాదని అన్నారు. మూడెకరాలలోపు పది లక్షల ఎకరాలు తగ్గించి రైతుబంధు వేస్తున్నారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే పాలమూరుకు నీళ్లు వచ్చాయన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టారు కానీ, డబ్బులు మాత్రం ఇవ్వలేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకపోతే కేసీఆర్ పెట్టిన పథకాలు అన్నీ పోతాయని అన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే అందరి జీవితాలు బాగుపడతాయని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



# వారందరి సంగతి తేలుస్తాం

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

**టీ మీడియా, ఫిబ్రవరి 18,విజయవాడ:**

విజయవాడలోని జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైఎస్సార్సీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ములాఖత్ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పుడు కేసు పెట్టి వంశీని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. చంద్రబాబుతో కలిసి పోలీసులు దిగజారి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీసులు టీడీపీ వారికి సెల్యూట్ చేస్తున్నారని ఆక్షేపించారు.పోలీసులు టోపీ మీద ఉన్న మూడు సింహాలకే సెల్యూట్ చేయాలని టీడీపీ నేతలకు కాదని జగన్ పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వీరందరి సంగతి చూస్తామని హెచ్చరించారు. వంశీ అరెస్ట్ చేసే సమయంలో ఓ సీఐ చాలా దురుసుగా ప్రవర్తించినట్లు చెప్పారు. ఏడాదిలో రిటైరవుతున్నానంటూ ఆయన అలా వ్యవహరించారని అన్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక ఆ సీఐ రిటైరైనా సరే అతని సంగతి తేలుస్తామని వ్యాఖ్యానించారు. పోలీసులు వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలని జగన్ సూచించారు. అన్యాయాలు, అక్రమాలు చేసిన నేతలనూ వదలబోమని జగన్ హెచ్చరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లా అండ్ ఆర్డర్ , ప్రజాస్వామ్యం దిగజారిందని ఆరోపించారు. వంశీని అరెస్ట్ చేసిన తీరే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. గన్నవరం తెలుగు దేశం పార్టీపై దాడి కేసులో బాధితుడుగా ఉన్న సత్యవర్ధన్ కుటుంబాన్ని చంద్రబాబు బెదిరించారని చెప్పారు. వంశీపై తప్పుడు కేసు పెట్టించి అరెస్ట్ చేయించారని విమర్శించారు.గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి సమయంలో వంశీ ఘటనాస్థలంలో లేకపోయినా చంద్రబాబు, లోకేశ్ అక్రమ కేసు పెట్టించారని జగన్ ఆరోపించారు. ఆయన ఎదుగుదలను ఓర్వలేకే ఇదంతా చేశారని చెప్పారు. సత్యవర్ధన్ పోలీసులు సహా జడ్జి ముందు ఇచ్చిన స్టేట్?మెంట్లలో ఎక్కడా వంశీ పేరు ప్రస్తావించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాఫియా సామ్రాజ్యం నడుస్తోందని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చాక వేధించిన వారందరిపైనా చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. జైలు వద్దకు ఆ పార్టీ నేతలు పేర్ని నాని, కొడాలి నాని, మల్లాది విష్ణు, నందిగం సురేశ్, దేవినేని అవినాష్ వచ్చారు.



# మహాకుంభ్ కాదు.. మృత్యు కుంభ్

## పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**టీ మీడియా, ఫిబ్రవరి 18,న్యూఢిల్లీ :**

ఉత్తరప్రదేశ్‌లోని యోగి సర్కార్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మతపరమైన కార్యక్రమం మహాకుంభమేళాకు సరైన ప్రణాళిక లేదని విమర్శించారు. ఇటీవలే అక్కడ జరిగిన తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ.. మహాకుంభ్‌ను 'మృత్యు కుంభ్'గా అభివర్ణించారు.కుంభమేళాకు వచ్చే వీఐపీలకు మాత్రం ప్రత్యేక హక్కులు కల్పిస్తున్నారని మండిపడ్డారు. పేదలను మాత్రం విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం 'దేశాన్ని విభజించేందుకు మతాన్ని అమ్ముతోంది' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంత సీరియస్ ఈవెంట్‌ను ఎందుకు ఓవర్ హైప్ చేశారంటూ..? యూపీ సర్కార్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు.

బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆ రాష్ట్ర అసెంబ్లీలో దీదీ మాట్లాడుతూ.. 'అది 'మృత్యు కుంభ్'. నేను మహాకుంభ్‌ను గౌరవిస్తాను. పవిత్ర గంగామాతనూ గౌరవిస్తా. కానీ అక్కడ సరైన ప్రణాళిక లేదు. ధనవంతులు, వీఐపీలకు ప్రత్యేక క్యాంపులు ఉన్నాయి. రూ.లక్షలు వెచ్చించి ప్రత్యేక టెంట్లు బుక్ చేసుకునే వ్యవస్థ ఉంది. కానీ పేదలకు మాత్రం ఎలాంటి ఏర్పాట్లూ లేవు. ఇలాంటి కార్యక్రమాల్లో (మేళా) తొక్కిసలాట ఘటనలు సాధారణమే. కానీ అలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా ఏర్పాట్లు చేయడం ముఖ్యం. ఇక్కడ మీరు ఎలాంటి ఏర్పాట్లు చేశారు..?' అంటూ యూపీ సర్కార్‌ను దీదీ ప్రశ్నించారు.



# మావోయిస్టుల బంద్ పిలుపు

## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో హై అలర్ట్

**టి మీడియా, ఫిబ్రవరి 18,ఛత్తీస్‌గఢ్ :**

మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఎన్‌కౌంటర్లకు నిరసనగా బీజాపూర్, సుక్మా, దంతెవాడ జిల్లాల బంద్‌కు మావోయిస్టులు పిలుపునివ్వడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, పూసుగుప్ప, మారాయిగూడెం అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టాయి. బంద్?లో మావోయిస్టులు విధ్వంసాలు సృష్టించే అవకాశం ఉన్నట్లు అందిన సమాచారంతో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నిస్తున్నారు.మావోస్టుల ప్రకటన విడుదల : ఇందుకు సంబంధించి ఇప్పటికే దక్షిణ్ సబ్ జోనల్ బ్యూరో, భారత కమ్యూనిస్టు పార్టీ అధికార ప్రతినిధి సమత పేరుతో మావోయిస్టులు ఓ ప్రకటన విడుదల చేశారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వచ్చిన మావోయిస్టులపై కాల్పులు జరిపి చంపారని అందులో పేర్కొన్నారు. కొంత మంది గ్రామస్థులను బంధించి చిత్రహింసలు పెట్టారని లేఖలో తెలియజేశారు. బీజేపీ పార్టీ సాగిస్తున్న కగార్ హత్యాకాండలకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఉద్యమం చేపట్టాలని కోరారు.స్తున్న కగార్ హత్యాకాండలకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఉద్యమం చేపట్టాలని కోరారు.

# విసిగిపోయిన రైతులు బ్యాంకులో వినూత్న నిరసన

**టీ మీడియా, ఫిబ్రవరి 18,ఆదిలాబాద్:**



జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రైతులు వినూత్న నిరసన చేపట్టారు. బ్యాంకు సిబ్బంది తీరును నిరసిస్తూ చొక్కాలు తీసేసి.. బ్యాంకులో బైఠాయించి, అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఒకటి కాదు రెండు కాదు నాలుగు గంటల పాటు అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ నిరసనను తెలిపారు రైతులు. తమ అకౌంట్లలలో ఉన్న డబ్బులను ఎస్బీఐ బ్యాంకు అధికారులు రుణమాపి వడ్డీ కింద మాయం చేశారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. బ్యాంకులో రైతులు బైఠాయించి నిరసన తెలుపడంతో ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురయ్యారు బ్యాంక్ సిబ్బంది, కస్టమర్లు.అసలింతకు ఏం జరిగిందంటే.. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం వడూర్ గ్రామానికి చెందిన మోహన్ అనే రైతుకు ఆదిలాబాద్ ఎస్బీఐ బ్యాంకులో అకౌంట్ ఉంది. గత ఏడాది పత్తి అమ్మిన డబ్బులను ఆధార్ అనుసందానం కారణంగా పోస్ట్ ఆఫీస్ అకౌంట్‌కు బదిలీ చేసింది సీసీఐ. అయితే, అప్పటి ఆదిలాబాద్ పోస్ట్ ఆఫీస్ మేనేజర్ విజయ్ జాదవ్ రైతుల అకౌంట్లలలో జమ అయిన డబ్బులను మాయం చేసి సైబర్ క్రైమ్ కు పాల్పడ్డాడు. ఈ ఘటనలో కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు రైతుల అకౌంట్లను ఫ్రీజ్ చేశారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా జోక్యంతో ఆ ఫ్రీజ్ అయిన అకౌంట్ల నుండి పత్తి డబ్బులను బాధిత రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది పోస్టల్ శాఖ. అయితే ఆదిలాబాద్ రూరల్ మండలం యాపలగూడ గ్రామానికి చెందిన రైతు నల్ల విలాస్, నక్కల జగదీష్ , జిల్లాల మోహన్ లకు చెందిన అకౌంట్లలో ఆ డబ్బులు జమ కాలేదు. దీంతో ఏడాదిగా పంట సొమ్ము కోసం తిరిగి తిరిగి అలసిపోయారు రైతులు. చివరికి ఆరా తీస్తే అసలు విషయం బయటపడింది. వారి సొమ్ము గతంలో తీసుకున్న రుణానికి వడ్డీ కింద జమ చేసుకున్నారు బ్యాంక్ అధికారులు. దీంతో ఏ చేయాలో తెలియక న్యాయం కోసం.. ఇదిగో ఇలా ఆదిలాబాద్ ఎస్బీఐ బ్యాంకులో అర్ధనగ్న ప్రదర్శనకు దిగారు.గత ఏడాది సీసీఐ నుండి పత్తి డబ్బులు రైతు మోహన్ కు లక్ష రూపాయలు, విలాస్ కు 76,000 లు, నక్కల జగదీష్ కు రూ. 2 లక్షలు రావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు తమకు న్యాయం చేయాలని బ్యాంకులో బైఠాయించి ఆందోళన చేపట్టారు. నాలుగు గంటల ఆందోళన అనంతరం ఎట్టకేలకు స్పందించిన బ్యాంక్ మేనేజర్ ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులను ఒప్పించడంతో ఆందోళన విరమించారు రైతులు.

# భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్



## ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషి

**టీ మీడియా, ఫిబ్రవరి 18,ఢిల్లీ:**

భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేశ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి రెండు గెజిట్ నోటిఫికేషన్లు వేర్వేరుగా విడుదలయ్యాయి. ఎన్నికల కమిషనర్ల నియామకంపై తీసుకొచ్చిన కొత్త చట్టం ప్రకారం నియమితులైన తొలి సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ నిలిచారు.ఎన్నికల ప్రధాన కమిషనర్?గా ఉన్న రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18తో ముగియనుండటం వల్ల నూతన సీఈసీని ఎంపిక చేశారు. అంతకుముందు ఇదే అంశంపై సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ తదుపరి సీఈసీ పేరును ఎంపిక చేసి రాష్ట్రపతికి సిఫార్సు చేసింది. రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఆ వెంటనే అధికారిక ప్రకటనలు విడుదలయ్యాయి. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం చేపట్టిన తొలి ఎంపికలు ఇవి. ప్రస్తుతం ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ సీఈసీగా బాధ్యతలు చేపట్టనున్నందున ఆయన స్థానంలో ఈసీగా వివేక్ జోషిని ఎంపిక చేశారు. సుఖ్‌బీర్ సింగ్ సంధు ఇప్పటికే మరో ఈసీగా ఉన్నారు.

**ఎవరీ జ్ఞానేశ్, జోషి**

26వ ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా నియమితులైన జ్ఞానేశ్‌కుమార్ చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. గతేడాది మార్చిలో ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా నియమితులయ్యారు. 2019లో కేంద్ర ప్రభుత్వం అధికరణం 370 రద్దు కోసం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును రూపొందిం చడంలో జ్ఞానేశ్ కుమార్ కీలక పాత్ర వహించారు. కేంద్ర హోంశాఖలో అప్పుడు ఆయన సంయుక్త కార్యదర్శి (కశ్మీర్ డివిజన్). ఆ తర్వాత సహకార శాఖ కార్యదర్శిగా 2024 జనవరిలో పదవీ విరమణ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సన్నిహిత సంబంధాలు ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. జ్ఞానేశ్ సీఈసీగా 2029 జనవరి 26వ తేదీ వరకు కొనసాగుతారు. ఆయన పర్యవేక్షణలోనే ఈ ఏడాది చివరిలో బిహార్, వచ్చే ఏడాదిలో తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. హరియాణా క్యాడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి వివేక్ జోషి. ప్రస్తుతం హరియాణా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

# సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 18, వనపర్తి బ్యూరో :**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్మిస్తున్న నూతన సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం పనులను మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంలోని ఈ మార్కెట్ ఉపయోగం లోకి వస్తే ఎంతోమంది చిరు వ్యాపారులకు దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రానికి, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి మధ్యలో ఉండే ఖిల్లా ఘనపురం మండల కేంద్రం అన్ని రకాల వ్యాపారాలకు నెలువుగా ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల వారికి, గిరిజనులకు ఇక్కడ వ్యాపారాలు చేసుకోవడానికి అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఖిల్లా ఘనపురం తో పాటు పెద్దమందడి, మూసాపేట్, బిజినపల్లి, భూత్పూర్, మండలాల ప్రజలు అనునిత్యం ఇక్కడికి వస్తూ ఉంటారని ఆయన పేర్కొన్నారు. వ్యాపారాలకు అణువుగా ఉండే ఈ మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రకాష్, రాజు, రమేష్, జయాకర్, లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చిన్ననాటి స్నేహితుడి కొడుకు రిసెప్షన్ కు హాజరైన ఎమ్మెల్యే**

ఖిల్లా ఘణపురం మండల కేంద్రానికి చెందిన తన చిన్ననాటి మిత్రుడు శ్రీరాములు కుమారుడి రిసెప్షన్ కు మంగళవారం వనపర్తి తూడి మేఘా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మిత్రుడి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. పెళ్లి, రిసెప్షన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ హాజరైన తనతో పాటు పదో తరగతి చదువుకున్న మిత్రులతో ఆయన కాసేపు గడిపారు. అనంతరం నూతన దంపతులను ఆశీర్వదించి బంధుమిత్రులతో కలిసి అయన ఫోటోలు దిగి కాసేపు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రకాష్, రాజు, రమేష్, జయాకర్, లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం**

వనపర్తి పట్టణంలో 7 వ వార్డుకు చెందిన పల్ల సుబ్బమ్మ మంగళవారం మరణించడం జరిగింది. స్థానిక మాజీ కౌన్సిలర్ నక్క రాములు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది వార్డు పెద్దలు శ్రీను సారు గారు కోర్టు రిటైర్డ్ ఆఫీసర్ సత్యనారాయణ, వార్డు నాయకులు అందరు కలిసి మరణించిన పల్ల సుబ్బమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వనపర్తి పట్టణంలో నాగవరం తండా 11వ వార్డుకు చెందిన సభవత్ రమేష్ మరణించడం జరిగింది. స్థానిక మాజీ కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. సభావాత్ భాస్కర్ సభావాత్ రమేష్ నాయక్ పత్లావత్ లక్ష్మణ్ సభావాత్ అరవింద్ నాయక్ సభావాత్ వాలి పత్లావత్ రాజు వార్డు నాయకులు అందరు కలిసి మరణించిన సభావాత్ రమేష్ గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.



## ప్రజలకు అండగా ఉంటా: కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, ఫిబ్రవరి 18,మేడ్చల్:**

నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద దుండిగల్ గ్రామ ప్రజలు తనతో కలిసి వారి సమస్యలను వివరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453,454 లలో ఆర్టిఓ ఆఫీస్ ఏర్పాటు కోసం కేటాయించిన 40 ఎకరాల భూమిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు.బిఆర్ఎస్ నాయకులు మాకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇపిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసారన్నారు.దుండిగల్ గ్రామ ప్రజలు,రైతులు తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దుండిగల్ గ్రామ ప్రజలు రైతులు అధైర్యపడవద్దు, మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సమస్యను మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ మాజీ ఎంపిటీసీ బండారి మహేష్ మాజీ వార్డు సభ్యులు పిట్లా నాగార్జున చెల్మల్ లక్ష్మణ్ పిట్లా సత్యనారాయణ మరియు నాయకులు ఆకుల ప్రేమకుమార్ పటేల్ దొంతి మహేశ్ ముదిరాజ్ తలారి రాజకుమార్ ముదిరాజ్ కావాలి శశి కుమార్ పండగ శ్రీశైలం ముదిరాజ్ చినంగి మల్లేష్ ఉప్పరి కృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.


# బీసీల పేరుతో పబ్బం గడుపుకుంటున్న పాలకులు

- తప్పుడు సర్వేలతో వంచన -బీసీ ఐక్యవేదిక

**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**



బీసీలకు 52% రిజర్వేషన్లు కల్పించవలసిందే, తప్పుడు సర్వేలతో మమ్మల్ని ఎంతకాలం వంచన చేస్తారు. బీసీల పేరుతో పబ్బం గడుపుకుంటున్న పాలకులకు ఇది ఆఖరిగా చేస్తున్న హెచ్చరిక. సతీష్ యాదవ్ బీసీ ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు. అరోపించారు.మంగళవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ సమాజ్ మోడల శ్రీనివాస్ అధ్యక్షతన ఆధ్వర్యంలో సూర్యారావు ముఖ్య అతిథిగా జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరై ప్రసంగించిన ఉమ్మడి జిల్లా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబి.సి ఓట్లతో పబ్బం గడుపుకుంటున్న పాలకులు బీ.సీ ల పేరుతో మోసం చేస్తున్నారని బీసీల నిజమైన శాతాన్ని నిర్భయంగా ప్రకటించి చట్టసభలలో మాకు రావాల్సిన శాతాన్ని మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాకు రావాల్సిన సీట్లలో మీరు కూర్చున్నారు కనుక రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పూర్తిస్థాయిలో మా సీట్లు మాకు ఇచ్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, లేనియెడల బాధ్యులను బీసీలు వెంటపడి ఓడించాలని పిలుపునిచ్చారు. అలాగే వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో రెండు కులాలు కలిస్తే చైర్మన్గా గెలిచారని ఒక మూడు కులాలు ఏకమైతే ఎమ్మెల్యేగా గెలుస్తారని ఇలాగే ప్రతి నియోజకవర్గంలో బీసీలు అంతా ఏకమైతే మొత్తం నియోజకవర్గాలు గెలుస్తాయని మా శాతాన్ని మాకు ఇవ్వకపోతే జరగబోయే ప్రమాణాలు ఇలాగే ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సింగేమ్ సూర్యారావు, ఉమ్మడి జిల్లా బీసీ నాయకులు, ఉమ్మడి జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, శ్రీనివాస సాగర్, లోక్ సత్తా జిల్లా అధ్యక్షులు సూగూరు రాజ్ కుమార్, బొడ్డుపల్లి సతీష్, పుట్టపాక బాలు, పాషా, శివకుమార్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి 50,000 లు విరాళం

**టీ మీడియా, ఫిబ్రవరి 18,మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ రూ.50,000లు ను అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రావు,సిహెచ్ లింగయ్య, రామ లక్ష్మారెడ్డి, వరికుప్పల దశరథ్, మాజడిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు గార్లకు అందజేశారు. వారికి ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 'అహం బ్రహ్మాస్మి ' లాంటి ఆధ్యాత్మిక లఘు చిత్రాలు మరిన్ని రావాలి

- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**టీ మీడియా,ఫిబ్రవరి 18, గోదావరిఖని :**



శ్రీ అయ్యప్ప స్వామి వారి మహిమలు తెలిపే అహం బ్రహ్మాస్మి లాంటి ఆధ్యాత్మిక లఘు చిత్రాలు మరిన్ని రావాలి అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అకాంక్షించారు. ఈమేరకు సోమవారం అర్ధరాత్రి గోదావరి ఖని ఎం ఎల్ ఏ క్యాంప్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి నిర్మాత గా వ్యవహరించిన అహం బ్రహ్మాస్మి లఘుచిత్రాన్ని విడుదల చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు... నిర్మాత జనగామ తిరుపతి, దర్శకుడు దూబాసి రాకేష్, నటి నటులను సాంకేతిక నిపులను అభినందించారు.ఈచిత్రాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలిఅని కోరారు.ఈ సందర్భంగా ఈచిత్రం విజయవంతం కావాలి అని దేవాలయాలలో వేద పండితులు బ్రహ్మ శ్రీ రాంపెల్లి వామన శర్మ, వాణమామలై రామాచార్యులు,పాపిట్ల రాజనరేంద్ర శర్మ గార్ల చేత ప్రత్యేక పూజలు చేపించారు.ఈ కార్యక్రమంలో పూజారులు వాణమామలై రామాచారి, అట్లూరి శ్రావణ్,కాంగ్రెస్ నాయకులు అసిఫ్ పాష , ఈదునూరి మల్లేష్, ఫకృద్దీన్,జనగామ క్రాంతి,అష్రఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోల సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు

**టీ మీడియా, ఫిబ్రవరి 18, ఆత్మకూరు :**

వనపర్తి జిల్లా ఎంపీడీవోల నూతన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డ అమరచింత ఎంపీడీవో పి. శ్రీనివాసులు కు కార్యాలయ సిబ్బంది కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరసింహయ్య జూనియర్ అసిస్టెంట్లు యాదయ్య, దేవన్న రామాంజనేయులు పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి ఎండి గౌస్ రాములమ్మ,కంప్యూ%ఒ%టర్ ఆపరేటర్లు ఉమా,శ్యామ్ గేకేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్‌ల కొరకై స్పెషల్ డ్రైవ్ అదనపు

- కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

**టీ మీడియా, ఫిబ్రవరి 18, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ల కొరకై ఫిబ్రవరి 19వ తేదీ నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం చేస్తున్నవారు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సిన వారి కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు రూట్ల వారీగా ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని చెప్పారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మున్సిపాలిటీ సిబ్బంది దుకాణాల వద్దకు వచ్చినప్పుడు వ్యాపారులు సహకరించి ట్రేడ్ లైసెన్స్ సేవలను పొందవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు.



## ఘనంగా శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి

**టీ మీడియా, ఫిబ్రవరి 18 ,ఆత్మకూరు :**

ఆత్మకూరు పట్టణంలోని స్థానిక వివేకానంద చౌరస్తా లో శ్రీ పరమహంస గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజా కార్యక్రమం నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్,దివాన్జి ప్రభాకర్ రావు, ఆవోప అధ్యక్షులు తాళ్లపల్లి నాగరాజు, దివాంజి వెంకట నరసింహ రావు, జిందే శ్రీనివాసులు మణివర్ధన్ రెడ్డి,నాగేశ్వర రావు,నరసింహ,బాలకృష్ణ, మండ్ల సూరి, రాము, వెంకటేష్, ఆర్ ఆర్ ల్యాబ్ రాజేష్, బాలు, వివేకానంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, ఫిబ్రవరి 1 18, వనపర్తి బ్యూరో :**



మంగళవారం రోజు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఛత్రపతి శివాజీ శోభాయాత్ర నిర్వహణపై హిందూ వాహిని కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా భారతదేశం విరాజిల్లుతున్నదని, ఒక మతాన్ని ఇంకో మతం వారిని పరస్పరం ఆదరించుకుంటూ పండుగలు జరుపుకునే సంస్కృతి మన వనపర్తి జిల్లాలో ఉన్నదని, అన్ని మతాల సారం ఒక్కటేనని తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలు శాంతి యుతంగా జరుపుకోవాలని, ఇలాంటి సమయాల్లో ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్రను జిల్లా ప్రజలంత శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు అవసరం అనుకున్న ప్రదేశాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తామని అందుకు ప్రజలంతా పోలీసువారికి పూర్తి సహకారం అందించాలని తెలిపారు. ఊరేగింపులో భాగంగా .సాంప్రదాయ,జానపద నృత్య ప్రదర్శనలు జరుపుకోవచ్చునన్నారు. సన్నాహక కార్యక్రమాలు సంస్కృతీ సాంప్రదాయ బద్దంగా ఉండాలని ఎవ్వరి మనోభావాలకు వ్యతిరేకంగా ఇబ్బంది కలిగేవిధంగా ప్రవర్తించకూడదని సూచించారు. ధ్వని కాలుష్యాన్ని పెంచే అనారోగ్య కారకమైన డిజే సౌండ్ సిస్టమ్స్ ను ఉపయోగించకూడదని ఎస్పీ తెలిపారు.శోభ యాత్ర సమయంలో అక్కడ అక్కడ ఏమైనా చిన్న సంఘటన జరుగుతాయని తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి జిల్లాహిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు, అరుణ్ కుమార్ గౌడ్, వనపర్తి జిల్లాలోని కొత్తకోట, ఆత్మకూర్, పెబ్బేర్, శ్రీరంగాపూర్ హిందూ వాహిని మండల అధ్యక్షులు హిందు వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.



## పందుల దొంగలు

**టీ మీడియా,ఫిబ్రవరి 18, ఆత్మకూరు :**

ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర చెరువు కట్ట పైన ఉన్న బ్రిడ్జి కింద ఉన్న పందుల కొట్టం నుంచి నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ కాపలాగా పడుకున్న చెన్నయ్య పరుశరాములు అనే ఇద్దరు అన్నదమ్ములను రాళ్లతో దాడి చేసి వాళ్లకు చెందిన సుమారు 30 పందులను నెంబర్ ప్లేట్ లేని ఒక బొలెరో వాహనంలో దొంగతనం చేసుకుని వెళ్లడం జరిగింది. వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు ఈ సంఘటనపై వచ్చి వివరాలు తెలుసుకున్నాడు. ఇట్టి సంఘటనపై ఆత్మకూరుకు చెందిన ఎరుకలి చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నామని ఎస్సై నరేందర్ తెలిపారు.



# సోలార్ లైట్స్‌కు దాత వితరణ

- ప్రారంబించి నీలయ్య యాదవ్
- అభినందించిన ఎస్సై జగన్ మోహన్

**టీ మీడియా, ఫిబ్రవరి 18, చిన్నంబావి:**

చిన్నంబావి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో నేర నియంత్రణ కోసం గ్రామస్థాయి నుండి చర్యలు చేపట్టేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేస్తుంది. అందులో భాగంగా చిన్నంబావి మండల ఎస్సై జగన్ మోహన్, పర్యవేక్షణలో సూచన మేరకు చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పాటిమీది నీలయ్య యాదవ్ లక్ష్మీపల్లి కింది స్టేజి దగ్గర ఒక సోలార్ లైటు, ఫై స్టేజి దగ్గర ఒక సోలార్ లైటు, రెండు సోలార్ లైట్స్ ను లక్ష్మీపల్లి కమిటీ అధ్యక్షులు పాటిమీది నిలయ్య యాదవ్, అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. రాత్రిపూట అనునిత్యం పాదరక్షకులకు సులభంగా ఉండటం కోసం ఏర్పాటు చేసిన సోలార్ లైట్స్ ను చిన్నంబావి మండల ఎస్సై జగన్ మోహన్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగన్ మోహన్ మాట్లాడుతూ రాత్రిపూట సీసీ కెమెరాలు పనిచేయాలంటే కచ్చితంగా లైట్స్ ఉండాలి కావున సోలార్ లైట్స్ ను ఇప్పించినటువంటి పాటీమీది నీలయ్య యాదవ్, ను మండల ఎస్ఐ జగన్ మోహన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పోలీస్ సిబ్బందితో పాటు లక్ష్మీపల్లి గ్రామ యువకులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం

**టీ మీడియా ఫిబ్రవరి 18, చిన్నంబావి:**



చిన్నంబాయి మండలం దగడపల్లి గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈరోజు విద్యార్థులే ఉపాధ్యాయులు దినోత్సవంగా జరుపుకోవడం జరిగింది. ఈరోజు ఒకరోజు కలెక్టర్, గా వీ లహరి, జిల్లా విద్యాశాఖ అధికారిగా పి వైష్ణవి, డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా బి భవాని, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా ఏ అఖిల, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బి మునీశ్వరి, వీరితో పాటు మొత్తము 18 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలను విద్యార్థులే పరిపాలించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు చాలా ఆనందంగా ఉత్సాహంగా నిర్వహించుకోవడం జరిగింది.

## రేణుక ఎల్లమ్మకు బోనాలు చెల్లించిన గౌడ సంఘం కులస్థులు

**టీ మీడియా, ఫిబ్రవరి 18, రామకృష్ణాపూర్:**





క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ రాజీవ్ చౌకులో గౌడ సంఘం జెండా వద్ద నుండి మంగళవారం మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో విఠల్ నగర్ లో ఉన్నటువంటి తాటి వనం వరకు పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.గౌడ సంక్షేమ సంఘం మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.అలాగే తాటి వనంలో నిర్మించనున్న ఎల్లమ్మ ఆలయం వద్ద దేవత మూర్తికి ఆచార సాంప్రదాయ పద్ధతిలో భక్తులు బోనాలు మొక్కులు సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా బోనాల నిర్వాహకులు కంభగోని సుదర్శన్ గౌడ్,బొమ్మ భూమయ్య గౌడ్,గండి కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం లోపు ఎల్లమ్మ ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు అన్ని విధాలుగా సహకరిస్తామని,బొమ్మ భూమయ్య గౌడ్,గండి కుమార్ గౌడ్ పేర్కొన్నారు.గౌడ కులస్థుల కుల దైవమైన ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనందంగా ఉందన్నారు.ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా సుదర్శన్ గౌడ్ యాభై ఒక్క వేల రూపాయలు,పది క్వింటాళ్ల రాడును అనగోని కుమారస్వామి గౌడ్ ఇవ్వడానికి ముందుకొచ్చారు.ఈ వేడుకల్లో గౌడ సంక్షేమ సభ్యులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిటి రహదారి మంజూరు చేయండి

**టీ మీడియా, ఫిబ్రవరి 18, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణం నుండి మూలమల్ల మీదుగా నందిమల్ల జూరాల డ్యామ్ వరకు 11 కిలోమీటర్ల మేర బీటీ రహదారి కోసం నిధులు మంజూరు చేయాలని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మూలమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్తల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రెండు నెలల్లో బిటి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా,ఆత్మకూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి, మక్తల్ యూత్ కాంగ్రెస్ నాయకులు తులసిరాజ్ యాదవ్, మూలమల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఏ సుధాకర్ వి.ప్రతాపరెడ్డి, తిరుమలేష్ లక్ష్మణ్ గ్రామ కాంగ్రెస్నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# మరోసారి రైతులతో సమావేశం అవుతాం

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



**టీ మీడియా, ఫిబ్రవరి 18,ఢిల్లీ:**
రైతు సంఘం నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్‌లో సమావేశం అనంతరం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పలు కీలక విషయాలు వెల్లడించారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు, కొన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జగ్జిత్ సింగ్‌తో కేంద్ర మంత్రి చండీఘడ్‌లో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.."పంజాబ్ ప్రభుత్వంతో కలిసి మేం రాజకీయాలో సంబంధం లేని రైతు సంఘం సంయుక్త కిసాన్ మోర్చా నాయకులతో సమావేశం అయ్యాం. మా మధ్య చర్చలు సానుకూలంగా సాగాయి. రైతుల డిమాండ్ల వివరంగా విన్న తర్వాత.. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టబోతుందో వివరించాను. అలాగే జగ్జిత్ సింగ్ దల్లేవాల్‌ను నిరాహార దీక్షను విరమించాల్సిందిగా కోరాను. అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. దానికి గురించి ఆలోచిస్తానని చెప్పారు. అలాగే మరోసారి రైతులతో సమావేశం కావాలని నిర్ణయించాం. ఫిబ్రవరి 22న మరోసారి రైతులు, రైతు సంఘాలతో చర్చలు జరుపుతాం. ఆ చర్చలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో నిర్వహిస్తాం" అని కేంద్ర మంత్రి వెల్లడించారు. అయితే రైతుల చాలా కాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న విషయం తెలిసిందే. అనేక రైతుల సంఘాలు ఒక్కటై సంయుక్త కిసాన్ మోర్చాగా ఏర్పడింది. ఈ సంఘానికి జగ్జిత్ సింగ్ నాయకత్వం వహిస్తున్నారు.గడిచిన కొన్నేళ్లుగా ఆయన అనేక సమస్యలపై పోరాటం చేశారు. కొన్ని ప్రత్యేక పంటలకు హామీ ధర, రుణమాఫి, 2020లో ఢిల్లీలో జరిగిన రైతు పోరాటంలో చనిపోయిన వారికి నష్టపరిహారం డిమాండ్లతో సంయక్త కిసాన్ మోర్చా పోరాడుతోంది. ఈ డిమాండ్లను నేరవేర్చాలంటూ రైతులు పలు సందర్భాల్లో ఢిల్లీకి పెద్ద ఎత్తున తరలివెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ, కేంద్ర భద్రతా బలగాలు రైతులను పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోనే ఆపేశాయి. దీంతో రైతు సంఘం నేత జగ్జిత్ సింగ్ నిరాహార దీక్ష చేపట్టారు. ఆయనతో చర్చలు జరిపి, ఆయనను హాస్పిటల్‌లో చేర్పించే ఏర్పాట్లు చేయాలని సుప్రీం కోర్టు గతంలోనే పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# అగస్టా వెస్ట్‌లాండ్ హెలికాప్టర్ స్కామ్

- క్రిస్టియన్‌కు బెయిల్



**టీ మీడియా, ఫిబ్రవరి 18,న్యూఢిల్లీ :**
అగస్టా వెస్ట్‌ల్యాండ్ ఛాపర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొన్న క్రిస్టియన్ మిచెల్ జేమ్స్‌కు సుప్రీంకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. 2018లో జరిగిన కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఈ వేగంతో అయితే 25 ఏళ్లలో కూడా విచారణ పూర్తి కాకపోవచ్చు అని వ్యాఖ్యానించింది. ఈ కేసును శుక్రవారానికి వాయిదా వేయాలన్న కేంద్రం అభ్యర్థనను న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. ఈ కేసులో తమ క్లయింట్ 2018లో అరెస్టయినప్పటికీ.. గత ఆరేళ్లుగా అండర్ ట్రయల్ కస్టడీలోనే ఉన్నారని మిచెల్ తరపు న్యాయవాదులు అల్జో జోసెఫ్, శ్రీరామ్ పరక్కత్, ఎంఎస్ విష్ణు శంకర్ అన్నారు. కేవలం ఆరోపణలు ఎదుర్కొన్నందుకే ఇన్నేళ్లు కస్టడీలో ఉంచారు. ఓ రకంగా ఈ కేసులో దోషిగా రుజువైతే.. కస్టడీలో జైలులో ఉన్న సమయం%ా% తనకు పడే జైలు శిక్షతో సమానమని మిచెల్ అన్నారు. మోసం చేయడం, నేరపూరిత కుట్ర, అవినీతి వంటి నేరాలపై మిచెల్‌పై అభియోగాలున్నాయి.

అలాగే విలువైన సెక్యూరిటీని ఫోర్జరీ చేసిన నేరానికి కూడా పాల్పడ్డారని మిచెల్‌పై ఆరోపణలున్నాయి.కాగా, అగస్టా వెస్ట్‌ల్యాండ్ నుండి 12 వివిఐపి హెలికాప్టర్‌ల కొనుగోలుకు సంబంధించి రూ. 3,600 కోట్ల కుంభకోణం జరిగింది. మిచెల్ యునైటెడ్ కింగ్‌డమ్ నివాసి. ఫిబ్రవరి 8, 2010న 556.262 మిలియన్ యూరోల విలువైన వివిఐపి ఛాపర్‌ల సరఫరా కోసం జరిగిన ఒప్పందం కారణంగా ఖజానాకు 398.21 మిలియన్ యూరోస్ (రూ.2,666 కోట్లు) వాటిల్లందని సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. జూన్ 2016లో మిచెల్‌పై దాఖలు చేసిన ఛార్జ్ షీట్‌లో అతను అగస్టావెస్ట్‌ల్యాండ్ కంపెనీ నుండి 30 మిలియన్ యూరోలు (సుమారు రూ. 225 కోట్లు) అందుకున్నారని ఇడి ఆరోపించింది.



## ఏసీబీ కి పట్టుబడ్డ సిఐ, కానిస్టేబుల్స్

**టీ మీడియా, ఫిబ్రవరి 18 ,మక్తల్ :**
ఎసిబి వలన సిఐ ఇద్దరు కానిస్టేబుళ్లు పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. నువ్వు కేసు విషయంలో మక్తల్ సీఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్ శివారెడ్డి నరసింహులు రూ 20,000 లంచం తీసుకొని చుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మహబూబ్నగర్ ఏసీబీ డిఎస్పి బాలకృష్ణ వీరిని అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. వారి ఇంట్లో సోదాలు కూడా చేశారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- ఆర్కెపి ఎస్సై రాజశేఖర్

**టీ మీడియా, ఫిబ్రవరి 18, రామకృష్ణాపూర్:**
రామకృష్ణాపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు మంగళవారం పోలీసులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆడవారి పట్ల జరుగుతున్న నేరాలు,సైబర్ నేరాలలో ఆర్థిక దోపిడీ ఏ విదంగా జరుగుతుందో విద్యార్థినులకు వివరిస్తూ,అట్టి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ చెప్పారు.
ఆడపిల్లలు ఉన్నతమైన విద్యను అభ్యసించి,గొప్ప హోదాలో ఉండేలా లక్ష్యాలను పెట్టుకొనీ, వాటికోసం కష్టపడి చదివి,అన్నీ రంగాలలో ముందుకెళ్లాలనీ అన్నారు.ఎవరైనా ఆకాతాయిలు దురుసుగా ప్రవర్తించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలనీ,మహిళల పట్ల జరుగుతున్న నేరాల కట్టడికోసం రామగుండం పరిధిలో షీ టీమ్ నిత్యం పని చేస్తున్నదని అన్నారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ల మోసాలకు గురి అయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కమీషనర్ గద్దె రాజు, ఏ ఎస్సై వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, కానిస్టేబుల్ సురేష్, స్వాతి, పాఠశాల టీచర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.



## మహాయుతి కూటమిలో చీలికలు

**టీ మీడియా, ఫిబ్రవరి 18,ముంబయి :**
మహారాష్ట్రలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అధికారంలో ఉన్న మహాయుతి కూటమిలో చీలికలు వచ్చినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన కొందరు ఎమ్మెల్యేలకు విఐపి భద్రతను తొలగించారు. సుమారు 20 మంది ఎమ్మెల్యేలకు వై కేటగిరి సెక్యూరిటీని హోం శాఖ ఉపసంహరించుకుంది. దేవేంద్ర ఫడ్నవీస్‌నే హోంశాఖను చూస్తున్నారు. దీంతో కావాలనే శివసేన ఎమ్మెల్యేలకు సెక్యూరిటీని సిఎం తగ్గించారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కేవలం శివసేన పార్టీ ఎమ్మెల్యేలకే కాదు..అటు అజిత్ పవార్ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు కూడా హోంశాఖ భద్రతను తగ్గించింది. అయితే శివసేనకు చెందిన ఎక్కువ మంది ఎమ్మెల్యేలకే భద్రత తగ్గించడంతో ఫడ్నవీస్, షిండేల మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం తారాస్థాయికి చేరుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# పవిత్ర నదికి పునరుజ్జీవం..

- కాలుష్యం నుంచి యమునాకు విముక్తి



**టీ మీడియా, ఫిబ్రవరి 18,ఢిల్లీ:**
అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాంశంగా మారిన యమునా నది శుద్ధి పనులు ప్రభుత్వం ఏర్పాటు కంటే ముందు నుంచే ప్రారంభమయ్యాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) యమునా నది శుద్ధి చేస్తామంటూ హామీ ఇచ్చింది. 2020లో ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూూ%) ఈ హామీ ఇచ్చినప్పటికీ.. ఐదేళ్లలో అమలు చేయలేకపోయింది. పైపెచ్చు నదిలో కాలుష్యం స్థాయులు నానాటికీ పెరిగిపోయాయి. ఛఠ్ పూజ, మౌని అమావాస్య వంటి పర్వదినాల్లో నదీ స్నానాలు చేసే ఉత్తరాదివాసులకు మురికి కాలువను తలపించేలా మారిన యమునా నది ఒక శాపంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కమలదళం, ఎన్నికల్లో ఈ అంశాన్ని విస్తృతంగా ప్రస్తావించి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యమునా నది శుద్ధి పనులు చేపడతామని ప్రకటించింది. చెప్పినట్టుగానే.. కొత్త ముఖ్యమంత్రి ఎవరన్నది తేల్చక ముందే ఈ నెల 16 నుంచే యమునా నది శుద్ధి పనులను ప్రారంభించింది. ఈ నెల 20న కొత్త ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈలోగా ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు.

**ప్రక్షాళనకు 4 మార్గాలు**
యమునా నది ఉత్తరాఖండ్‌లో హిమాలయాలను వీడిన తర్వాత హర్యానా, యూపీ సరిహద్దుల మీదుగా ప్రవహించి ఢిల్లీ నగరాన్ని చేరుకుంటుంది. ఇక్కడి వరకు సాగించే ప్రయాణంలో నది పెద్దగా ఎక్కడా కలుషితం కావడం లేదు. కానీ ఎప్పుడైతే ఢిల్లీలోకి ప్రవేశిస్తుందో.. అక్కణ్నుంచే నదికి కష్టాలన్నీ మొదలవుతున్నాయి. 3 కోట్లకు పైగా జనాభా నివసిస్తున్న ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్ నుంచి అనునిత్యం మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి నదిలో కలుస్తున్నాయి. ఢిల్లీని దాటిన తర్వాత మథుర, ఆగ్రా నగరాల నుంచి కూడా పెద్ద మొత్తంలో మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. ఢిల్లీలో 57 కి.మీ మేర ఈ నది ప్రవహిస్తోంది. ప్రభుత్వం ఢిల్లీలో ప్రవహించినంత మేర శుభ్రం చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం 4 అంచెల ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. వాటిలో ఇప్పటికే కలగలిసిపోయిన కాలుష్యం చెత్తను తొలగించడం ఒకెత్తయితే, ఇకపై నదిలో కలుషిత జలాలు, మురుగు చేరకుండా నిరోధించడం మరో ఎత్తు. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి సోమవారం (ఫిబ్రవరి 17న) మీడియాతో మాట్లాడుతూ.. 2027 డిసెంబర్ నాటికి యమునా నదిని పూర్తిగా శుభ్రం చేస్తామని చెప్పారు.

**క్లీనింగ్ ఆపరేషన్:**
ఇప్పటికే టన్నుల కొద్దీ చెత్త యమునా నదిలో ఉంది. దాన్ని శుభ్రం చేయడం కోసం ఫిబ్రవరి 16న యంత్రాలతో క్లీనింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ట్రాష్ స్కిమ్మర్లు, వీడ్ హార్వెస్టర్లు, డ్రెడ్జి యుటిలిటీ యూనిట్లతో నదిని శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ యంత్రాలు నదిలో అడ్డదిడ్డంగా పెరిగిన కలుపు మొక్కలను తొలగించడంతో పాటు నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తాయి. అలాగే మురుగునీటితో పేరుకుపోయిన మేటలను కూడా డ్రెడ్జింగ్ యంత్రాలు తొలగిస్తాయి.

**సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లు:**
సాధారణంగా నగరాల్లో మురుగు నీరు నేరుగా నదిలో కలపకుండా శుద్ధి చేసిన తర్వాతనే విడుదల చేయాలి. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ఆ మురుగునీటిని శుద్ధి చేయడం కోసం "సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లు" (%ూూ%)లు అవసరమవుతాయి. కానీ ఢిల్లీలో ఇప్పటికే ఉన్న ఎస్టీపీల సామర్థ్యం సరిపోవడం లేదు. పైపెచ్చు అవి సరిగా పనిచేయడం లేదు. దీంతో ఉన్నవాటిని పూర్తి సామర్థ్యంతో పనిచేయించడంతో పాటు కొత్తగా మరో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు గ్రహించారు. యుద్ధ ప్రాతిపదికన కొత్త ప్లాంట్లను ఏర్పాటు చేసే చర్యలకు శ్రీకారం చుట్టినట్టు అదనపు ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి వెల్లడించారు.

**కాలుష్యకారక పరిశ్రమల మూసివేత:**
నదిని తీవ్రంగా కలుషితం చేస్తున్నవాటిలో పారిశ్రామిక వ్యర్థాలు ఒకటి. అవి ప్రాణాంతక రసాయన వ్యర్థాలతో కూడి ఉంటాయి. పారిశ్రామిక వ్యర్థాలను నేరుగా నదిలో కలపకుండా చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికీ అవి ఎక్కడా సరిగా అమలు కావడం లేదు. ఈ పరిస్థితుల్లో ఢిల్లీలో నదిలోకి నేరుగా కాలుష్య జలాలను విడుదల చేస్తున్న పరిశ్రమలను మూసేయించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

**పారిశ్రామిక వ్యర్థాల శుద్ధి కేంద్రాలు:**
పారిశ్రామిక వాడల్లో అన్ని పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థాలను శుద్ధి చేసేందుకు "కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్" (%జజుూ%)లు ఉంటాయి. ఢిల్లీలోని పారిశ్రామిక వాడల్లో ఉన్న ఈ %జజుూ%లు నామమాత్రంగా పనిచేస్తున్నాయి. "ఆపరేషన్ క్లీన్ యమున"లో భాగంగా ప్రతి పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతనే నదిలోకి విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒకవేళ శుద్ధి చేయడం సాధ్యపడని పరిశ్రమలను మూసేయడం లేదా ఢిల్లీ నుంచి మరో చోటకు తరలించడం వంటి ప్రత్యామ్నాయలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టింది.ఇన్ని చేసినా నదిలో అక్కడక్కడా కలుషిత జలాలు వచ్చి కలుస్తూనే ఉంటాయి. అయితే స్వల్పమొత్తంలో కలిసే కాలుష్యం సహజ ప్రవాహంలో కొట్టుకుపోతుంటాయి. కానీ పెద్దమొత్తంలో కలుషిత జలాలు కలిసినప్పుడు పాల నురుగు మాదిరిగా నదిపై తేలియాడుతున్న దృశ్యాలు కనిపిస్తాయి. ఈ పరిస్థితి నుంచి విముక్తి కల్పించి.. పర్వదినాల్లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు పరిశుభ్రమైన జలాలను అందించడం కోసం భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించాయి.

**నదులను దేవతలుగా కొలిచే దేశంలో...**
నదులను దేవతలుగా కొలిచే దేశంలో జీవనదులు మురికి కూపాలుగా మారుతున్నాయి. ఇలాంటి సెంటిమెంట్లు ఏవీ లేని యూరప్, అమెరికా వంటి పశ్చిమ దేశాల్లో నదులను అత్యంత శుభ్రంగా కాపాడుకుంటున్నారు. ఆ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మన దేశంలోనూ అందిపుచ్చుకుని నదులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నదీమతల్లులకు ప్రతిరోజూ హారతి ఇస్తున్న దేశంలో.. నదీ జన్మస్థానం నుంచి సముద్రంలో కలిసే వరకు అడుగడుగునా దేవతగానే భావించాలి. అప్పుడే నదిని కలుషితం చేయకూడదన్న భావన ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. ఒకసారి నదిని శుభ్రంగా కాపాడుకోగల్గితే.. ఆ తర్వాత సుందరీకరణ పనులు కూడా చేపట్టేందుకు ఆస్కారం ఉంటుంది.




## బ్రెజిల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

**టీ మీడియా, ఫిబ్రవరి 18,హైదరాబాద్ :**
రాష్ట్రంలో పెట్టుబడులు పెంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు స్టార్టప్‌ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ మరో కీలక ఒప్పందం చేసుకుంది.అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్ , బ్రెజిల్ కు చెందిన గోయస్ కంపెనీ ఆధ్వర్యంలో పనిచేసే హబ్ గోయస్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు.. ఆ సంస్థ ప్రతినిధులతో నేడు హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో ఈ సమావేశం జరిగింది. మీటింగ్ అనంతరం టీ హబ్ సి ఈ ఓ అజిత్ జాగిర్దార్, గోయస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనాకు వచ్చారు.ప్రధానంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారంతో ముందుకెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.మార్కెట్ యాక్సెస్‌తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై టీ-హబ్ , హబ్ గోయస్ కలిసి పని చే

## పట్నాలో కాల్పుల కలకలం..



**టీ మీడియా, ఫిబ్రవరి 18,పట్నా :** బీహార్ రాజధాని పట్నాలో కాల్పుల కలకలం చెలరేగింది. కాంకర్ బాగ్ ఏరియాలోని ఓ ఇంటి ఆవరణలో ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఒక భూ వివాదం విషయంలో చోటుచేసుకున్న గొడవ కాల్పులకు దారి తీసింది. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసుల రాకను గమనించిన దుండగులు తప్పించుకునేందుకు సమీపంలోని బిల్డింగులోకి వెళ్లారు. దాంతో పోలీసులు ఆ బిల్డింగును చుట్టుముట్టారు. దుండగులను లొంగిపోవాలని ఆదేశించారు. అనంతరం నలుగురు దుండగులను అదుపులోకి తీసుకున్నారు. మరికొందరు పారిపోయారు. పారిపోయిన నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ కాల్పుల్లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పారు. ఘటనపై ప్రతిపక్ష ఆర్జేడీ అగ్ర నాయకుడు, బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. సీఎం నితీశ్ కుమార్‌కు ప్రజల బాగోగులు పట్టిలేవని ఆరోపించారు.

## 92 బైకులు, 5 ఆటోలు సీజ్ ..

### డిఎస్పి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కార్టన్ సెర్చ్



**టీ మీడియా, ఫిబ్రవరి 18,తూప్రాన్:**తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో డిఎస్పి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్టన్ సెర్చ్ నిర్వహించామన్నారు. అందులో భాగంగానే తూప్రాన్ సిఐ రంగకృష్ణ,స్థానిక ఎస్సై జి.శివానంద తో పాటు 8 మంది ఎస్ఐలు,105 మంది కానిస్టేబుల్ తో సహా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు చేరుకొని, సరైన ధ్రువపత్రాలు లేని 92 బైకులు,5 ఆటోలను సీజ్ చేశామన్నారు. ఇందులో 8 బైకులకు నంబర్ ప్లేట్లు లేనివగా గుర్తించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను రోడ్లపై నడపరాదని, ఒకవేళ ధ్రువపత్రాలు లేని వాహనాలు రోడ్లపై నడిపిన కారణంగా ప్రమాదాలు జరిగిన సందర్భంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని డిఎస్పి వెంకటరెడ్డి హెచ్చరించారు. ఈ కార్టూన్ సెర్చ్‌లోసీఐ రంగకృష్ణ, తూప్రాన్ ఎస్ఐ జి.శివానందం, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, వెల్దుర్తి ఎస్ఐ రాజు, శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, కౌడిపల్లి ఎస్ఐ రంజీత్ రెడ్డి, తూప్రాన్ ఎస్ఐ 2 యాదగిరి, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, నార్సింగ్ ఎస్ఐ అహ్మద్, పోలీస్ కానిస్టేబుల్‌లో సిఆర్పిఎఫ్, బలగాలు తదితరులు పాల్గొన్నారు.